REG. No. M. 2185

REG. No. N. 45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు–దక్కను

10312

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ { ప్రమోదూతనామ సంవత్సర శ్రావణ బ॥ ౧౪ శనివారము 23–8–30 { సంచిక ౩౨

పాఠశాలలో చరిత్ర పఠనము

బాలురకు పౌరసత్వము నంపు శిక్షగఅపుటయే చరిత్రాదర్శము

పాఠశాలలలో చరిత్రపఠనము దోషభూయిష్ఠముగా నున్నది.
శిక్షణముపొందిన ఉపాధ్యాయులులేరు. ఇప్పటి పాఠ్యగ్రంథములు సరియైనవికావు.

బాలుర ప్రపంచమును విశాలదృష్టితో భావించునట్లు చరిత్రను బోధించవలయును.
మహమ్మదీయబాలురు మహారాష్ట్రము, ఆంధ్రము కన్నడములలో నేదైన నొకటియును,
హిందువులు పార్సి కాని ఉర్దూకాని నేర్చుకొనవలయును.

చరిత్రోపసంఘపు నివేదికాంశములు

౧౯౩౦ జూలైలో సిటీకాలేజియందు సమావేశమయిన ఉపాధ్యాయుల మహాసభయందు పాఠశాలలలో చరిత్రాధ్యయనమును గురించి ప్రాఫెసరు సిరుగూరి హనుమంతరావు పంతులు ఎం.ఎ.ఎల్. టిగారు చదివిన చరిత్రోపసంఘపు నివేదికాంశములు సంగ్రహముగా ఇందు క్రిందపొందు పరుపబడినవి.

దోషములు.

పాఠశాలలలో చరిత్రపఠనము దోషభూయిష్ఠముగా నున్నది. చరిత్రాదర్శమేమో గుర్తెరుగుటలేదు. విజ్ఞానాత్మకముగ చరిత్ర విస్మరింపబడుచున్నది. గుడ్డిపాఠముగా పదములను వల్లెవేయుటయే ఇప్పుడు చేయుచున్నపని. చరిత్రకును ఇతరవిషయములకునుగల పరస్పరసంబంధమును సమన్వయము చేయుటలేదు. ఉపాధ్యాయులు విషయగ్రహణమందు తగు శ్రద్ధగైకొనుటలేదు. పాఠశాలలలో శిక్షణ్యకమును గడచిన (Trained) ఉపాధ్యాయులు తగినంత మందిలేరు.

ఆదర్శము

చరిత్రాదర్శమేమి? బాలురకు పౌరసత్వమునందు శిక్షగఅపుటయే. చరిత్రయొక్క తము, తమ తెగలయందు గల యభిమానము మానవజాతియొక్క యభిమానముగా ఎట్లు పరిణమించినదో తెల్పుట మానవజాతి వృత్తాంతమే. చరిత్ర పఠనమువలన బాలురు ప్రపంచమును విశాలదృష్టితో భావించునట్లు బోధించవలయును. ప్రపంచవిజ్ఞానమునకు నానా వారలొనర్చిన ప్రత్యేకసేవను బాగుగ చాటునట్లు చెప్పవలయును. హైందవవిజ్ఞానమునకు హిందూ మహమ్మదీయ ఆంగ్లేయ విజ్ఞానములు తోడ్పడినరీతి భూతకాలపు వాటి విషయము లను దృష్టిపథమునందుంచుకొని వర్తమాన కాలమునాటి విషయములను సమన్వయము చేయవలయును. ఆధునిక సమస్యలనుగూర్చి యోచించుటకు తగిన విమర్శనాశక్తిని పోషించవలయును.

ప్రణాళిక

ఉస్మానియా ఉన్నత పాఠశాలలకును ఇంగ్లీషు ఉన్నత పాఠశాలలకును ఒకేవిధమగు విద్యాప్రణాళిక (curriculum) ఉండుట మంచిది. దేశభాషలే బోధన భాషలుగా నుండునట్లు ప్రోత్సహించవలయును

పఠనక్రమము

౩ వతరగతి	దక్కను చరిత్రతో సంబంధముగల హిందూదేశ చరిత్రకథలు
౪ వతరగతి	దక్కను చరిత్రకథలు
౧ ఫారము	దక్షిణ హిందూస్థాన చరిత్రకు దానికి సంబంధించిన హిందూదేశ చరిత్ర
౨ ఫారము	హిందూదేశచరిత్ర పూర్వ మధ్య యుగములు
౩ వఫారము	హిందూదేశచరిత్ర—ఆధునికయుగము వెనుకటియుగము లప్పునర్విమర్శనము
౪ వఫారము	పూర్వ మధ్యయుగములు [వివరణము]
౫ వఫారము	ఆధునికయుగపు వివరణము
౬ వఫారము	హిందూదేశచరిత్రమును సాకల్యముగా గ్రహించవలయును దీనితో బాటు సివిక్సు (పౌరధర్మదర్శనము) నేర్పవలయును ద్వితీయ సామ్రాజ్యము నందు హిందూదేశమునకుగల స్థానమునుగూర్చి సామాన్య విజ్ఞానము కలిగించవలయును

ఇంగ్లండు దేశచరిత్ర అభీష్ట విషయము

౫ వఫారము ఇంగ్లండు దేశచరిత్ర ౧౬౦౩ వరకు

౬ వఫారము ” ౧౬౦౩ తరువాతది

దక్షిణ హిందూదేశచరిత్ర మూడవ ఫారమువరకు ఎక్కువగ బోధించవలయును హిందూమహమ్మదీయ బాలురు పరస్పర విజ్ఞానమును అభిమానించునట్లు చేయవలయును. పూర్వయుగములందు గ్రీసు, రోము దేశములతోగల సంబంధమును ఆనాటినుండి ఏర్పడిన ప్రాముఖ్యమును బాలుర నిరూపించవలయును. ఆధునికోద్యమములనుగూర్చి మనసునకు నాటునట్లు వివరించవలయును

పద్ధతులు

ఇప్పటిపఠనపు గ్రంథములు సరియైనవి కావు. పాఠ్య గ్రంథములు ఇంగ్లీషులోను రాష్ట్రపు దేశభాషలందును నిర్ణ యించవలయును. సివిక్సు పౌరధర్మమునుగూర్చిన పాఠ్య గ్రంథము నిర్మితము కావలయును. చరిత్రయునకును భూగోళశాస్త్రమునకును గల సంబంధము ఎల్లప్పుడు దృష్టిపథము నందుంచుకొనవలయును. తెలుగు మరాఠి కన్నడము అను భాషలలో నొక్కదానిని పఠించునట్లు మహమ్మదీయ బాలురను ప్రోత్సహింపవలయును. హిందూబాలురను పారసీగాని ఉర్దూకాని పఠించునట్లు ప్రోత్సహింపవలయును

పాఠశాలా కార్యకరణమందు జట్టుజట్టుగా కలసి పనిచేయునట్లు ప్రోత్సహించవలయును.

పరిశోధన సహాయకములు

చరిత్రాధ్యయనమునకు ప్రత్యేకశాల యవసరము. చిత్తరువులు చార్టులు దేశపటములు పాఠశాలకు సంబంధించిన వస్తుప్రదర్శనశాలలు (మ్యూజియమ్సు) వినోదయాత్రలు చరిత్రగ్రంథ భాండారములు మూలాధారగ్రంథములు మాజిక్‌లాంతరు కలకములు మొదలగునవి ఇవన్నియు చరిత్రాధ్యయనమునకు ప్రాముఖ్య సాధనములు

ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయుడు ఆవిషయమునుగూర్చి సమచిత విజ్ఞానియై యుండవలయును. ప్రతిపాఠమునుగూర్చి సూచన పట్టికను విడదు చేయవలయును.

బోధనాభ్యాస కేంద్రములలో చరిత్రబోధనమును గూర్చి పునస్మరణపు ఏర్పాటు చేయవలయును. విద్యాశాఖ నిధినుండి ద్రవ్యసహాయముతో చరిత్రాధ్యాపకులు వినోద యాత్రలు (Excursions) సలుపుటకు ప్రతి సంవత్సరము ఏర్పాటు చేయవలయును. విజయవంతముగు చరిత్రబోధనమునకు సమదర్శనము చాల యవసరము.

H. E. H. The Nizim's State Railway.

మహాఘనతవహించిన నైజాం స్టేటు రైల్వే ప్రకటన

పెద్దలైను, చిన్నలైను, రైలు బండ్ల కాలములో ౧౯౩౬ సంవత్సరము సెప్టెంబరు ౧ తేదినుండి దిగువమార్పులు చేయబడినవి.
౧ వాడి, బెజవాడ, బల్లార్షా, సింగరేణి, బొగ్గుగనులు వగైరా మధ్యనడచుబండ్లు

పైకిచదువవలయును						క్రిందికి చదువవలయును			
౨౫ అప్ పాసెంజరు	౧ అప్	౩ అప్	౫ అప్			౪ డౌన్ పాసెంజరు	౬ డౌను ఫాస్టుపాసెంజరు		౨౬ డౌను పా. ౨ డౌన్ మేలు
మహమ్మదాబాదు బీదరుకు							మహమ్మదాబాదు బీదరు నుండి		
	15 35	21.45	23.20		రా. వాడి	పో 1.50	11.55		16.30
	12.52	18.44	20.28		పో. వికారాబాదు	రా 4.58	14 14		19.9
9.3	12.32	18.36	20. 8		రా.	పో 5 8	14 22	17 48	19.25
7.2	10.56	16.44	18 0		పో. హైదరాబాదు బి.జి	రా 6 59	15.43	20.5	20.50
6 47	9.42	16.31	17.48	11.58	రా	పో 7.25	16.10	20.15	21.9
	10.25								
6.30	8.20	16.17	17.30	11.35 పో	సికింద్రాబాదు	రా 7.42	16.35	20.32	21.25
			౫ అప్	11.0			౧౨ డౌన్ జి.టి.ఇ		
	7.48	15.45	ఢిల్లీకి		రా	పో 8 30	17.25		21.45
	5.0	12. 7	21.12	౨౫ అప్	పో. కాజీపేట	రా 11 54	20.20	7.25	0.25
	4.45	11.43	20.42	పాసెంజరు	రా	పో 12.12		7.55	0.35
							౮ డౌన్ పాసెంజరు		
	2.53	9.20	18.47		పో. డోర్నకల్	రా 14.27		9 38	2 16
	2.26	8.55	18 22	22.10	రా.	పో 14 52	7.2	10.2	2 41
	23.50	5.50	15.50	19. 0	పో, బెజవాడ	రా 17.50	10.0	12.15	5.0
౧ అప్ మేలు	౩ అప్ పాసెంజరు	౧౧ అప్ ౭ అప్ జి.టి.ఇ, పాసెంజరు				౪ డౌన్	౬ డౌన్	౧౨ డౌన్	౨ డౌన్

౧౧ అప్ జి. టి ఇ.	౯ అప్ పాసెంజరు			౧౨ డౌన్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్సు	౧౦ డౌన్ పాసెంజరు
ఢిల్లీకి	వార్ధాకు			ఢిల్లీనుండి	వార్ధానుండి
3-35	20-0	రా బల్లార్షా	పో	0.50	5.5
21-12	13-15	పో కాజీపేట	రా	7 25	11 35
20-42		రా	పో	7 55	

౩౭ అప్	౩౯ అప్	౬౭ అప్			౩౬ మిక్సుడు	౩౮ మిక్సుడు	౪౦ మిక్సుడు
8-25	14-20	[illegible]-15	రా డోర్నకల్	పో	3 30	10 15	19.0
7- 0	13-0	23-50	పో సింగరేణి బొగ్గుగనులు	రా	5.0	11 40	20.30
౩౭ మిక్సుడ్	౩౯ మిక్సు	౪౧ మిక్సు			౩౬ డౌన్	౩౮ డౌన్	౪౦ డౌన్

మంగళ, శుక్రవారములలో ఒకడబ్బా హైదరాబాదు [బి జి] నుండి ఢిల్లీకి గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్ ద్వారా పోవుచుండును

౨. డోర్నకల్ భద్రాచలంరోడు వికారాబాదు బీదరు రైల్వే

పైకిచదువవలయును			క్రిందికి చదువవలయును
౪౩ అప్			౪౨ మిక్సుడు
13-15	రా డోర్నకల్	పో	6 55
11- 0	పో భద్రాచలంరోడు	రా	9 20
౪౩ మిక్సుడు			౪౨ డౌన్
౧౫ అప్			౪౬ మిక్సుడు
12-20	రా మహమ్మదాబాదు బీదరు	పో	14 10
9-20	పో వికారాబాదు	రా	17 20
9-3	రా	పో	17 48
౪౫ మిక్సుడు			౪౬ డౌన్

౩. మన్మాడు, సికింద్రాబాదు, (ఎం. జి.) ద్రోణాచలం మధ్యనడచుబండ్లు

పైకి చదువవలయును.					క్రిందికి చదువవలయును.			
౧౪ పాసెంజరు	౧౬ పాసెంజరు	౭౪ ఎస్. కోచ్			౧౫ అప్ పాసెంజరు	౧౩ అప్ పాసెంజరు	౭౫ ఎస్. కోచు	
3 30	18 10		రా. మన్మాడు	పో 12.30	21.40			
23.24	14 50	రా10.11	పో ఔరంగాబాదు	పో 15.35	0.39	10.28		
21.45	13.0	8.5	పో జాల్నా	రా 17.23	2.27	12 27		
21.45	12.36	౭౪ ఎస్. కోచ్ 20 6	రా	పో 17.35	2.50	12 50		
18.21	9 20	రా 16.28	పో పర్భని			16 5 రా		
		11.48		పో 20.44	6.0		12.17	
		౭౬ ఎస్. కోచు				౭౭ ఎస్కోచ్		
17.30	8.30	0.50	పో పూర్ణా	రా 21.56	6.40		13.15	

17.13	8.13	10.29		రా		పో 21.46	7.5	7.38	హింగోలి
16.18	7.17	9.28		పో	నాందేడు	పో 22.36	8.1	8.15	
		౧౬ ఎస్. కోచ్						రా	
13.10	4.3			పో	నిజామాబాదు	రా 2.3	11.16		౧౯ పాసెంజరు
12.48	3.46	0.45		రా		పో 2.27	11.36		4.15
8.5	22.50	19.5		పో	సికిందారాబాదు	రా 8.15	17.0	18.0	10.35
7.42	౧౬ డౌన్					౨౨ పాసెంజరు		ఎక్స్‌ప్రెస్	
	22.20	18.50	7.15	రా		పో 9.0	17.20	19.10	10.55
7.17	22.2	18.25	6.57	పో	హైదారాబాదు	రా 9.18	17.37	19.18	11.12
౧౨ డౌన్		౨౦	[illegible]		(ఎం.జి)				
	21.37		6.53	రా		పో 9.23		19.23	
	18.13		3.53	పో	మహబూబునగరు	పో 13.2	౧౧ ఎక్స్‌ప్రెస్	21.21	౯౦ మిక్సుడ్
	13.46		23.42	పో	కర్నూల్ టౌన్	రా 17.16		2.2	
7.50	13.34	19.35	23.22	రా		పో 17.28	21.10	2.14	10.15
4.45	11.20	16.30	21.10	పో	ద్రోణాచలం	రా 19.50	0.10	4.20	13.20
		మైసూరునుండి					మైసూరుకు		
౯౧ మిక్సుడ్	౨౧ పాసెంజరు	౯౭ మిక్సుడ్	౧౭ ఎక్స్‌ప్రెస్			౨౨ పాసెంజరు	౯౦ మిక్సుడ్	౧౮ ఎక్స్‌ప్రెస్	౯౦ మిక్సుడ్

౪. హింగోలి బ్రాంచి జి. ఐ. పి. రైల్వే

పైకి చదువవలయును — క్రిందికి చదువవలయును

౧౬	౧౪	౧౦ మిక్సుడు		౧౧ మిక్సుడు	౧౩ ఎస్ కోచు	౧౫ ఎస్ కోచు
20.23	7.20	17.5	రా పూర్ణా పో	8.40	5.30	13.37
17.30	6.35	16.11	పో బస్మత్నగరు పో	9.26	6.15 రా	14.20
		13.30	రా హింగోలి పో	12.30		16.35
౧౬ ఎస్ కోచు	౧౪ ఎస్ కోచు	౧౦ మిక్సుడు		౧౧ మిక్సుడు	౧౩ ఎస్ కోచు	౧౫ ఎస్ కోచు

౬౩ అప్		౬౪ మిక్సుడు
17.45	రా పర్బని పో	9.40
14.30	పో పూర్ణా జనాధ్ రా	13.20
63 మిక్సుడు		౬౪ డౌన్

౫. పెద్దలైను చిన్నలైను లోకలు బండ్ల కాలములో స్వల్ప మార్పు చేయబడినది. వివరములకై స్టేషనులందు అంటించియుండు టైం టేబిల్ చూడుడు.

(అనుమతిచే)

చీఫ్ ట్రాన్సు పోర్టేషన్ సుపరింటెండెంట్సు ఆఫీసు, సికింద్రాబాదు ౧౯ అగస్టు ౧౯౩౦ — హేచ్. ఇ. విలియమ్సు, చీఫ్ ట్రాన్సుపోర్టేషన్ సుపరింటెండెంటు.

హెచ్చరిక

(ఒక దేశాభిమాని)

ప్రపంచమంతయు మిగుల వేగముగా అభివృద్ధిచెందుచుండ మనరాష్ట్రము మాత్రము ఇంకను నిద్రనుండియైన మేల్కొనకున్నది. విద్యాయం ప్రపంచ మంతటిలో మనము చివరస్థానము ఆక్రమించియున్నారము. ఇట్టిస్థితిలో మనదేశాభివృద్ధినంతయు లు ప్రజాసంస్థల కొరకు పనిచేయువారున్నప్పటికిని వలసియున్నది. అసలేమన రాష్ట్రమున ధనికుల సంఖ్యాయనుగుల తక్కువ. ఆపున్నవారి యందైనను ప్రతిమానమునకు త్రాణములున్నది. ఏ సామ్రాజ్యమైనను సహాయ్యకులని చెప్పుకొనదు. వీరుమరేమంటిరి వందలకొలది రబ్బుపాడుచేయుటకు ఎంతమాత్రము వెనుదీయుటలేదు. ప్రభుత్వము చేయుచుండు జాతీయ ప్రయోజనములకై తోడ్పడుటకు పనిలు కలిగినవని చెప్పవచ్చును. ఆందువలన సాతమున్నసేవలు పోవుపోసుకొనువారికి ఆచట నిలుచనిచ్చుటేసుంద అయినది. వారందరును ప్రస్తుతము మనరాష్ట్రమును శాసించుకొను చున్నారు. అనుభవముకలగు మనశాస్త్రీయులను, ధర్మాత్ములనియు ప్రాచీన భావపరాయణులనియు ఖ్యాతిమొంది యజ్ఞయాగాదుల పేరవందలకొలది రూపాయలను వెచ్చించుచున్నారు. వీటికితోడ్పాటునకు మనరాష్ట్రమునందు ఇట్టివారిసంఖ్య తక్కువలేదు.

ఒకసంవత్సరము ముందు బెజవాడలో ఒకయజ్ఞమొనర్పబడునని 'కొన్నినెలలు (మనరాష్ట్ర) మునుండి గొంపోబడెను. అయజ్ఞమెటుల జరుపబడెనో మనకు తెలియదు. ప్రతి సంవత్సరము, గుడి గోపురముల పేరిట వసూలగు మొత్తము నటుంచుము, జగద్గురు లందరు మనరాష్ట్రమునే విహారవంతముగ చేయదలచుచున్నటులున్నది. గత సంవత్సరము ఒక పీఠాధిపతిగారు కరీంనగరము జిల్లాకు దయచేసి అచ్చటి జనులను పీల్చిపిప్పిచేసిరి. వారికానుకలును, గుమాస్తాలును ప్రజల నిర్బంధపరచి డబ్బు వసూలుచేసిన విధములు తలచుకొనినచో ఒళ్లుకంపించును. వారుమానకొండూరు యను గ్రామములోనే, చాతుర్మాసికము జరిపినపుడు వేలకొలది ద్రవ్యమును ఖర్చుచేసిరి. ఇంతలోనే వేరొక పీఠాధిపతులు నల్లగొండ ప్రాంతములందు సంచరించుచున్నారు. వేలకొలది ద్రవ్యము నవ్యయపరచుచున్న ఈ జగద్గురువులు దేశమున కేమి లాభముచేకూర్చుచున్నారో తెలియదు. ఎన్నడైనా నానాటికి నశించిపోవుచున్న హిందూసంఘ పునరుద్ధారణముకై ఏదైనను ప్రయత్నించుచున్నారా? ముండమోపుల సమస్యలకు తొలగించుటకు తప్పుపిరుచేయు సంఘ సంస్కరణ మొనరించుటలేదు. పోనీ దేవభాషయగు సంస్కృత భాషను జనసామాన్యమందు ప్రచారమునకు తెచ్చుటకైనను మతసంస్కరణమైన చేయదలచినారా యున్న, 'అదియంతకంటె సున్న. నేనెంతటిలోనుంచినను పిదపనికాకులనుకొట్టగద్దలకు వేయుటతప్ప నేరొందుకని పించుటలేదు, ప్రజలు వీరికొసగు ధనమును విద్యాసంస్థలకొసంగినచో మనదేశమభివృద్ధిచెందుట కవకాశము కలుగును మనరాష్ట్రమున స్వాములవారి పాంబికములను చూచి మోసపోవువారిలో, వర్తకులు మొదటివారు. మిర్యాలగూడెపు వర్తకులు కీ. శే. గారు వేంకటరామయ్యగారి స్మారకచిహ్నమునకై రు.౧౫౦౦ వసూలుచేసి జగద్గురువుల కర్పించి త్రైమాసికము జరిపించుటయందు తోడ్పడ గలచిరట. ప్రపంచమున స్మారకచిహ్నములను పేరిట గ్రంథాలయములను వైద్యశాలలను, సభామందిరములను, నిర్మించుచున్నారు కాని తిండిబోతులకు భక్ష్యభోజనములచే తేన్పులతో సంతృప్తి చెందువారరుదు. ఆవర్తక ప్రముఖులగు మిర్యాలగూడెము వర్తక సంఘము వారేమిచెప్పుచున్నారో కనుగొనవలసియున్నది. ఇకనైనా పాత్రమెరిగి దానముచేయవలయునను లోకోక్తిని మనసునందుంచుకొని తమ ధనము మంచికార్యములందు వినియోగించెదరనిగాక.

పౌరుల ప్రసంగములు

భాషాంతరీకరణశాఖ—ఉర్దూ నిఘంటు—గుంజాయిషు—పత్రికలపై దాడి—పేరాస—వెట్టిచాకిరి—రత్నములుగలవా?—స్త్రీత్రభాష

భాషాంతరీకరణ శాఖ

ఈశాఖ యెందుకేర్పర్చబడినదో కాని ఉర్దూ భాషాభిమానులే తీవ్రముగ విమర్శించియున్నారు తత్ఫలితముగ ఈ సంవత్సరాంతమున ఈశాఖను మూసివేయుటయో లేక సంస్కరించుటయో జరుగును. ఈ శాఖాధ్యక్షులు రాజీనామా గొనగిరి. కారణమీ విమర్శనలే అయియుండవచ్చును. ఈలోపల విచారణ సంఘమువారేమి సూచించెదరో చూడవలసియున్నది. ఈశాఖవారు సంవత్సరమునకొలది కష్టించినేర్పరచి ప్రకటించిన గ్రంథములు కళాశాలావరణములో కూడ అంత యుపయోగకరమో లేదో చెప్పజాలను. అటులగుచో ఈ గ్రంథములకై వెచ్చించు ద్రవ్యము వ్యర్థమే కదా!

* * * *

ఉర్దూ నిఘంటు

మన దేశపు ఖజానాలో ద్రవ్యమధికముగ గలదు అందుచే ఉదారులగుమన ప్రభుత్వమువారు విచ్చలవిడిగ వెచ్చించెదరు. ఉర్దూనిఘంటు వ్రాయుటకు ఒక మౌల్వీసాహెబుకు నెలకు వేయి రూపాయల వేతనము నిచ్చెదరట. వారింతవరకు కళాశాలలో ఉర్దూభాషా ప్రొఫెసరులుగనుండి అయిదారు నూర్లు పొందుచున్నారు. ఇపుడు నిఘంటు పూర్తి చేయుటకు పది సంవత్సరముల గడువు కోరబడినది. ముందీకాలము హెచ్చించవచ్చును. అయితే నిఘంటు వ్రాయుటకు ఇంత ధనము నిచ్చింపవచ్చునా? ఉర్దూ భాషలో నిఘంటువు లేదా? కీ. శే. సర్ సయ్యద్ అహమదు సా॥ ఒక మనిషి మోతకోలు నిఘంటు వ్రాసియుండిరికదా! అది యుపయోగపడదా? ఏదో నాలుగైదు వేలు బహుమాన మిచ్చెదమని ప్రభుత్వమువారు ప్రకటించిన ఎవ్వరైన నీకార్యమునకు పూనుకొనరా?

* * * *

గుంజాయిష్

మన ప్రభుత్వమువారి యీ పాలిసీ యేమిటో యూహించజాలను. భాషాంతరీకరణశాఖ యున్న ఉస్మానియా కళాశాల భవనములన్న, కొందఱు మౌల్వీలకు యేదో మాసికమున ధన సహాయము జేయుటయన్న, ధనవంతులకు విద్యార్థి వేతనము లిచ్చుటయన్న, వెంటనే మంజూరీకై పూనుకొందురు. కాని రోడ్లు వేయించుమని కోరిన, నగర పారిశుద్ధ్యమునకై శ్రద్ధ వహించుమనిన, ఊరూర పాఠశాలలు పెట్టించుమనిన, గ్రంథాలయములకు సహాయము జేయుమనిన, "గుంజాయిషు" లేదందురు. ఈ గుంజాయిషు కూడ విచిత్రమైనదే. వారి యిష్టము వచ్చిన కార్యములకు గుంజాయిషు ఉండును. చిన్న యుద్యోగులకు జీతములు హెచ్చించుమనిన గుంజాయిషులేదు. కాని అధికారుల అలవెన్సులకు మాత్రము గుంజాయిషుకలదు మొత్తముపైన మన ప్రభుత్వమువద్ద ప్రజాహిత కార్యములకై ధనములేదు కాని కొన్ని కుటుంబములకు మరియు కొందఱికి మాత్రముఅమితముగ ధనము గలదు

* * * *

పత్రికలపై దాడి

ఈరాష్ట్రమున అనేకులున్న వేపకొనిమిత్ర పత్రికలు ...ండులో కొన్ని యిదివరకే ప్రజానుగ్రహమునకు పాత్రమైనను ప్రభుత్వాగ్రహమునకు గురియై నశించినవి. ఉన్నవైనను కొన్ని గుంపులపై చుచు, చందాదారులు లేకనో, ద్రవ్యాభావము చేతనో ఉండి లేనట్లుగానే నడచుచున్నవి. ఈ పరిస్థితుల ట్లుండగా ప్రభుత్వమునకు ఉన్న పత్రికలపై కూడ దాడి వెడలవలెనను బుద్ధి జనించినట్లున్నది. ఎట్లనగా యిదివరకు రాతులములలో పుగనున్న పత్రికలపై పాలనాయును, అంతకన్న హెచ్చుగా గలవానికి అర్ధణాయును, తపాలాచార్జి గైకొన వలెనని యేర్పాటు యుండెను. ఇప్పుడు సామాన్య ప్రజలచే గైకొనబడు చుండునట్టి పత్రికలకు కూడ రాతులములలోపు దానికి ఆ పైసలు గైకొన వలయునని తపాల శాఖవారు ప్రకటించిరి. ఇట్టుల చేసి వీరేమిలాభము గణించెదరు? పొట్టివానిని పొడుగువాడు కొట్టిన పొడుగువానిని దేవుడు కొట్టునుకదా!

* * * *

పేరాస

తపాలశాఖకు ఆదాయము హెచ్చించవలచిన నింక నెన్నియో యుపాయములు గలవు. వీరికి సామాన్య ప్రజలపై హెచ్చించిన తపాలచార్జిచే దాదాపు లక్ష రూప్యముల ఆదాయము హెచ్చునని వారే ప్రకటించిరి. ఇక పత్రికలపై హెచ్చించిన ఆరువేల రూప్యముల లాభము కలుగును. ఈ ఆరువేల రూప్యములవలన ఎందరి క్షేమములు హెచ్చు చేయుదురో? ఎందరికిఅలవెన్సులొసగెదరో? పై లక్షవలన వీరెందరి జీతములను, అలవెన్సులను హెచ్చించిరో? ఇంతేగాక వీరికి ఆదాయము గలుగవలెనన్న ప్రతి గ్రామమునందును పోస్టాఫీసు స్థాపింపవచ్చును. పెద్దపెద్ద యుద్యోగుల జీతములలోను, అలవెన్సులలోను మార్పు గలిగింపవచ్చును కాని యివియన్నియు అసాధ్యములు గావా? ఇటులొనర్చిన యుద్యోగు లలుగుదురు! ఇక సాధ్యమెద్ది? బీదపత్రికలపై దాడివెడలుటయే. పతిత్వ్రాకరణముచే పత్రికాధిపతు లాగ్రహమునొంది పిచ్చిపిచ్చి వ్రాతలు వ్రాసెదరు. ఐనచో తపాలాచార్జి ఉన్నదున్నట్లుంచుటయే. అట్లయిన ఖజానాలో ఆ వేల ద్రవ్యము తప్పగును. ఇంకేమి చెప్పవలయును. "ఇతోభ్రష్టః తతోభ్రష్టః"

* * * *

వెట్టిచాకిరి

ప్రభుత్వోద్యోగుల జులుము దినదిన ప్రవర్ధమానమధికమగుచున్నది అందులో పోలీసుయుద్యోగుల అధికారము వీరి యనికార ప్రాబల్యము వలన గ్రామ ప్రజలకు—అందు ముఖ్యముగ వర్తకులకును, మాదిగులకును—సర్వ కష్టములు సంప్రాప్తించుచున్నవి వర్తకులు వీరి బాధ పడజాలక వీరికి దినబత్తెములు ఉద్దరకిచ్చి, యిరల యడగిన చీవాట్లు పడజాలక దుకాణములను ఓసివేయు చున్నారు ఇందుచేనైనను, తమ కష్టములు రూపుమాయకుండుటచే యిప్పుడిప్పుడు కొన్ని చోట్ల వర్తకులు వర్తక సంఘములు స్థాపించుకొనుచున్నారు అమాదిగులకో వెట్టి గలదు. గ్రామోద్యోగులకు సర్కారీ యుద్యోగులకు, వెట్టిచాకిరిచేసి, తన్నులు తిని, కష్టము చేయవలయును. వీరు విద్యావిహీనులగుటచే సంఘము స్థాపించుకొనజాలక సకల కష్టములను సహించుచున్నారు. వీరికి దిక్కెవరు? "ఎవరికివారే యమునాతీరే"

* * * *

రత్నములు గలవా?

సైమను కమీషను సైమన్ నివేదిక గూర్చి సెలవిచ్చిన వాక్యములతో భారతదేశమందలి యే పక్షమువారైనను ఏకీభవించజాలరు. ఆ నివేదిక యందు వారికిగల సద్బుద్ధి అమూల్యరత్నము లేనియో తెలుపలేదు. కాంగ్రెసు వారు డొమినియన్ ప్రతిపత్తికై పట్టుబట్టుచుండగా, సైమన్ నివేదికను ఆధారపరచుకొని రౌండుటేబిల్ సభలో చర్చించవలయునట. ఇంతకన్న విపరీతమేముండును? వీరు కమిషను వారి అభిప్రాయములకు తాళము వేసిరనియే చెప్పవచ్చును. వీరు దేశీయ సంస్థానములకేమిలాభము గూర్చుకొని వచ్చెదరో చూడవలయును. అయినను వీరు సూచించిన విషయములనుబట్టి బ్రిటిషువారి సలహాలను కిరిమీదు మార్పు లేకుండ అంగీకరించువారని తోచకపోదు. స్వదేశ సంస్థానాధిపతులు దేశీయులకు తోడ్పడినచో అగౌరవము కలుగునుకదా! రాజులైన సామాన్య ప్రజలకు లొంగవలసి వచ్చునుకదా! అందుకే కదా వారు చక్రవర్తి యాజమాన్యమును కోరుచున్నారు.

* * * *

స్త్రీత్రభాష

బొంబాయి నగరమున స్నాతకులకు హితోపదేశము చేయుచు న్యాయమూర్తి అలీమీర్జా అక్బరుఖాన్ సా॥ భారత దేశమునకు డొమినియన్ ప్రతిపత్తి నొసగబడినచో ఇంగ్లీషుభాషకు బదులు ఉరుదూ చేయవలయునని సూచించిరి. ఇది అమోఘమంచితగినదే కాని ప్రత్యేకముగ ఉరుదూకే ఈ గౌరవ మేల నొసంగవలయునో? ఉరుదూ భాష ఇంత అభివృద్ధి చెందెనదా? ఒక నిజాం రాష్ట్రము లోనే ఉరుదూ భాష ద్వారా విద్య గఱపబడుచుండుటచే రాష్ట్రప్రజలు నిమగ్నించుచుండె సిద్ధాంతములుగల భారత దేశమునకీ భాష అనుకూలించునా? సర్వస్వతము జాతీయోన్యమము ఫలితముగ హిందీభాషను భారతీయు లందఱును నేర్చుకొనిరి. కొన్ని ప్రాంతములవారు చదువజాలకున్నను గ్రహింప గలుగుచున్నారు. ఈభాష మాతృభాషగ గలవారి సంఖ్యకూడ యితర భాషలు మాట్లాడువారికన్న హెచ్చుగ నున్నది. హిందీ భాషకే గౌరవ మివ్వవచ్చును. ఉరుదూ సంకర భాష. ఇపుడిపుడు అరబీ, పార్సి పదములచే క్రొత్తరూపము దాల్చినది. అంతేకాని దీని ప్రత్యేకత యేమిగలదు?

"యుగంధరుడు"

వినాయక చతుర్థివలన బుధవారము పత్రిక ప్రకటింప బడదు. గో. సం,

గోలకొండపత్రిక
ప్రమాదూత నామ సం॥ శ్రావణ బ॥ ౧౪
శనివారము

ఉర్దూ నిఘంటు

మన ప్రభుత్వము వారు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకై పదరానివాట్లు పడుచున్నారు. ద్రవ్యమును ఉదారముగా ఖర్చు పెట్టుచున్నారు. ఇంతకు పూర్వ మిుాలిస్సుమా శాఖపై మన ప్రభుత్వ వారు వ్యయము చేసిన విషయమును విమర్శించి యుంటిమి. ప్రస్తుతము ఉర్దూ నిఘంటువొకటి సిద్ధము చేయుటకై మౌల్వీ అబ్దుల్ హక్ గారిని పనిమీద నియోగించియున్నారని వినుటకు చాల సంతోషమైనది. మౌల్వీ గారు ఉర్దూలో అపూర్వపాండిత్యము కలవారని వినుచున్నాము. అట్టివారిని నీయుక్తపు కార్యమునకై వినియోగించుట ప్రశంసనీయమే?

కాని ఒక్క విషయము మాత్రము విమర్శనీయము. మౌల్వీసాహెబు గారికి ప్రతినెలకు ౧౦౦౦ రూపాయిలజీతముపై పది సంవత్సరముల వరకు పని యిచ్చియున్నారు. అనగా వీరీపని పూర్తిచేయు వరకు రు ౧౨౦౦౦౦ జీతముపొందుదురు.

ఇంతటితోడనే పూర్తిగాదు. ఇదంతయు సమగ్రమైన తర్వాత దీని అచ్చు వేయించవలెను. ప్రభుత్వమువారిఅచ్చు శ్రేష్ఠముగా నుండును. వారికాగితము ఉత్తమ స్థేజి గలదిగానుండుట కేమి సందేహము. ఇవంతయు పూర్తియగువరకు ౨౦ లేక ౩౦ వేలు ఖర్చు అగును.

ఇన్ని రూపాయిలు ఖర్చుపెట్టి ఒక్కటి ఘంటువును తయారుచేయుచున్న భాషయెంత ధన్యమైనదో యనూహించుము. ఆంధ్రదేశమందు వేదము వేంకటరాయశాస్త్రిగారు రచించినసంశితులు వ్రేసుకొండెను. అట్టివారి చెమూర్యరామాయణ(?) నిఘంటువాప్రారంభము చేయించి నప్పుడు వారికి నెలకు ౨౫ రూపాయిలకన్న నెక్కుడియ్యలేదు. కాని యీ ఉర్దూ నిఘంటువు చాల తక్కువసమయముతో గూడి నట్టిది.

ప్రభుత్వమింత ఖర్చు పెట్టుచున్నను ఉర్దూ తెలుగు నిఘంటువు మాత్రమొక్కటియైనా కూడ యుద్యోగము ప్రస్తుతమేను. ఎవరైన హిందువులకరు, స్వయముగా తమ పర్యంతము కష్టించుచున్న వస్థలోపై మదరాసువాసియగు కొండలరావుగారు ఉర్దూ తెలుగు నిఘంటువు వ్రాసి మా ప్రభుత్వసహాయము కోరిగా [illegible] దొరికినదో, బహుశః వ్యక్తి నిఘంటువు [illegible] భాషకు లేక ఉర్దూ [illegible] చేసినా!

[illegible] మేము శ్రీ [illegible] రాజా రాజేశ్వరరావు బహద్దరు దోమకొండ సంస్థానాధిపతి కేవలము [illegible] ఉర్దూ ఉర్దూ సర్వస్వము (? Hindu pada) వ్రాసియున్నారు. నాడు వ్రాసినంత నిఘంటు గ్రంథము లోక రెండెన్న బంధ్యమాయెను విశేషమాట్లాడు. ఇది మేము చూచి చాల ఆశ్చర్యపడి యున్నాము. మౌల్వీ గారికి మూల పరిశ్రమచేసిన శ్రీమంతు రాజాగారే వ్రాసియున్నారు. కావున ప్రభుత్వమువారు శ్రీ రాజులుగారి యనుమతిపొంది వారిగ్రంథమునుఅవసరమయిన మౌల్వీగారితో పరిశోధనచేయించి ముద్రించుటయుక్తముగా దోచుచున్నది. ప్రజల ద్రవ్యము విశేషముగానీపద్ధతివలనవ్యయమునుండిరి,

సంస్థానములు: రౌండు టేబిల్ సభ

దక్షిణ హిందూస్థాన స్వదేశ సంస్థానముల పక్షమున రౌండు టేబిల్ సభయందు చర్చించు విషయములగూర్చి నాలోచించుటకు బెంగుళూరు నగరమున మహాసభ జరిగెను. సభాచర్య స్థలాంతరమున ముద్రించియున్నాము. సభా ప్రారంభము చేయుచు మైసూరు దివానులగు అమీనుల్ముల్క మిర్జా యిస్మాయిల్ సా॥ తమ యభిప్రాయములను వెల్లడించిరి. సైమనుని వేదికనుపక్షపాతములేకుండసాకల్యముగ జదివినచో మంచివిషయములన్గ్రహించవచ్చుననియు, వానిని నాధారముగ జేసికొని లండను నగరమున జరుగు రౌండుటేబిల్ సభయందు చర్చించ వచ్చుననియు, కాంగ్రెసు నాయకులు డొమినియన్ ప్రతిపత్తికై పట్టు పట్టరాదనియు సూచించిరి. అటులగుటచే భారతదేశమునకు వీరే పరిపాలనను గోరుచున్నారో మేమూహింప లేకున్నాము. భారతదేశమునకు డొమినియన్ ప్రతిపత్తినుండి తీరవలయునని పలువురు రాజకీయ వేత్తలు సూచించిరి. ప్రభుత్వమువారికి అంపగనుండిన గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రిగారే సైమను నివేదికను ఖండించి భారతీయుల స్వపరిపాలనా హక్కు స్థిరపరచిరి. సర్ శివస్వామి అయ్యరుగారీ నివేదికయందు బ్రిటిష్ పరిపాలనము సమర్థించుటకెట్లు ప్రయత్నింపబడినదో వివరించిరి. వీరీ నివేదికను సాకల్యముగ చదివియుండలేదా? వీరు రాజకీయములలోఅనుభవజ్ఞులు కారా? అట్టిచో దివానుగారు వెల్లడించిన అభిప్రాయములువిపరీతములనుటలోసందియముండజాలదు.

ఇక ఇస్మాయిల్ సా॥ సూచించిన ఇతర విషయములకు వత్తము. భారత దేశమున నొక ఉన్నతన్యాయస్థాన (Supreme court) ముండవలయునని తెలిపిరి.ఇది యెల్లరు అంగీకరించిన విషయమే.భారత సమాఖ్య గూర్చియు,కేంద్రశాసనసభలగూర్చియు వీరు తెలిపిన అంశములకును సర్. ఎం. విశ్వేశ్వరయ్య గారి సూచనలకును కొద్ది భేదమున్నది. విశ్వేశ్వరయ్యగారిసూచనలు దక్షిణ ఇండియా స్వదేశ సంస్థాన ప్రజామహా సభ వారిచే తిరువాన్కూరునందు అంగీకరింపబడినవి. వానిననుసరించుచు మైసూరు ప్రజా ప్రముఖులు విజ్ఞప్తి ప్రకటించి యున్నారు. వీనిగూర్చి సంస్థాన ప్రజల కెట్టి వ్యతిరేకాభిప్రాయ ముండజాలదు.

సంస్థానముల సమస్య విషదీయుటలో సంస్థానాధీశులుతోడ్పడవలసియున్నది. వీరుప్రజలమేలెమి వెలుగ భావించినచో తామున్యాయ మార్గమున పరిపాలించెదమని హామీయిచ్చినచో, బ్రిటిషుఇండియా వారికిని, స్వదేశ రాజన్యులకును, ఎట్టిచిక్కులుండబోవు.

ముఖ్యముగ ప్రజాప్రముఖుల విజ్ఞప్తిని సంస్థానాధీశులు గమనించ వలసియున్నది. స్వదేశీయ రాజ్యములలో వెంటనేబాధ్యతాయుతప్రభుత్వము నెలకొల్పవలయునని వీరుకోరుచున్నారు. భారత సంస్థానములలో నాయకమణియనదగు హైదరాబాదు తమపై ఖరిగూర్చి ఏమియు ప్రకటించి యుండలేదు. ప్రతినిధులు మాత్రమెన్నుకొనబడిరి. మైసూరు రాజన్యులు ప్రజానురంజకులనియు, స్వాతంత్ర్యప్రియులనియు, ప్రతీతిగలదు. వారైనను తమప్రజల యభీష్టము నెరవేర్చి శాశ్వతకీర్తి సంపాదించెదరా? లేనిచో సంస్థానప్రజలు తమసోదరు భారతీయులవలె సత్యాగ్రహములకై పూనుకొనినచో ఆశ్చర్యపడ నవసరములేదు.

వనపర్తి వారసత్వపు తగాదా

(మా ప్రత్యేక ప్రతినిధి)

వనపర్తి వారసత్వము కేసిప్పుడు ప్రభుత్వ సభయందు హైకోర్టుప్రధాన న్యాయమూర్తులగు మిర్జాయార్జంగ్ బహాదురు, నవాబు అకీలుజంగ్ బహాదురు యెదుట విచారణ జరుగుచున్నది. రాజారామేశ్వరరావుగారు కీర్తిశేషులైన పిమ్మట పెద్దకుమారులగు రాజా కృష్ణదేవరాయలుగారు విల్లుప్రకారము జరుపుటకును, విరాసతుగూర్చియు దరఖాస్తు పెట్టుకొనిరి. కాని కొన్నాళ్ళకే వారు కాలధర్మ మొందిరి.వీరికొక కుమారులున్నారు ఈలోపల చెన్నరాష్ట్రమునయున్న జమీందారీ గూర్చి చెన్నపురి హైకోర్టునందు కేసు జరిగెను. విల్లు ప్రకారము జమీందారీ, మద్రాసునందున్న భవనము రామదేవరావుగారికి చెందెను. సంస్థానము కృష్ణదేవరాయలుగారి అనంతరము కోర్టు నిగ్రానిలో నుంచబడెను. తరువాత వనపర్తి సంస్థానముగూర్చి తగాదా బయలు దేరెను. రామదేవరాయలుగారు సంస్థానమునందు తమకు భాగము రావలయునని కోరుచున్నారు.విల్లుప్రకారము నడువవలయునని కృష్ణదేవరాయలుగారి మైనరుకుమారుని పక్షమువారనుచున్నారు. మన అతియాత్ శాఖలో విచారణ జరిగెను. అందు ఇంచుమించుగా అన్ని అంశములును రాజా రామదేవరావుగారి పక్షమునజరిగినవి. దీనిపై కృష్ణదేవరాయలు పక్షమువారు బాబ్ ఇ హుకూమతునకు మురాఫా చేసిరి. కృష్ణదేవరాయలువారి పక్షమున వాదించుటకై సర్ తేజ్ బహాదురు సప్రూగారు వచ్చిరి. రామదేవరావుగారి పక్షమున రాంచంద్రనాయక్ బారెట్లా, ఆరావముదు అయ్యంగారును, రాయెగుల్బహాదురును పనిచేయుచున్నారు.

గత బుధవారమునాడు ౧౦ గంటలకు ప్రత్యేక కోర్టువారియెదుట విచారణ ప్రారంభమయ్యెను. సర్ సప్రూగారు నాడుపూర్తియు తెల్లవారి గురువారమునాడును వాదించిరి. సప్రూగారు ముఖ్యముగా నీక్రింది విషయములను చర్చించిరి:—

(౧) అతియాతువారు తీర్మానించినట్లుగా వనపర్తి ముఖ్తాల సంపుటముకాదనియు, అదిజాగీరు రాజ్యమేయనియు. (౨) రాజ్యమగుటచే విభజింపకూడదనియుఅట్లు విభజించినట్లు పూర్వమునుండి దాఖలాలు లేవనియు (౩) ఈ సంస్థానమునకు (Law of Primogeniture) పెద్దకుమారుడే అధికారియగు నాచారము కలదనియు (౪) ఇందుకు ననుమలు వేంకటశాస్త్రిఅను నతడొక గ్రంథము వ్రాసెననియు, ముఖ్యముగా రామదేవరావుగారి సంరక్షణ క్రిందయే విల్నామా వ్రాయబడెననియు సప్రూగారు వాదించిరి. కొన్ని ప్రీవీకౌన్సిల్ తీర్మానములు వినిపించిరి. నేను రామచంద్రనాయకుగారి వాదము ప్రారంభమయ్యెను.

దక్షిణ భారత సంస్థానముల మహాసభ

సంస్థానములలో బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్ప వలయునని ప్రజాప్రముఖులు కోరుట.

ఈ మహాసభను మైసూరు దివానులగు అమీనుల్ముల్కు మిర్జా ఇస్మాయిల్ సాహెబు రాబోవు రౌండుటేబిల్ సభయందు స్వదేశ సంస్థానముల గూర్చి చర్చింపవలసిన విషయములగూర్చి బెంగుళూరునందు ఈనెల ౧౬ వ తేదిన సమావేశ పరచిరి. ఈసభకు అధికారులును, అనధికారులును చెక్కుమంది వచ్చిరి. తిరువాన్కూరు మహారాజాగారుకూడ వచ్చిరి. దివానుగారు సభాప్రారంభము చేయుచు సైమను నివేదిక మిక్కిలి ఉపయోగకరమైనదనియు, దానిని పూర్తిగ పరిశీలించిన దానితో చాలమంది యేకీభవించెదరనియు, రాజ్యాంగ నిర్మాణవిషయమున నది గొప్పలక్ష్యముగా నున్నదనియు, లండనసభ చర్చలకిది ప్రధానాధారముకాక తప్పదనియు, కాంగ్రెసువారి డొమినియను ప్రతిపత్తిమాట పట్టింపు అనవసరమనియు, నుడివిరి. స్వాతంత్ర్యసంపాదనమునకు ముందు యూరోపియనులకు హామీనిచ్చుటగూర్చియు, సాంఘిక సమస్యగూర్చియు సంస్థానముల సమస్యగూర్చియు పరిష్కరింప బడవలయుననియు సంస్థానములకును బ్రిటీషుఇండియాకును సమాన బాధ్యతగల క్రొత్త శాసన సభయొకటి యేర్పడవలెననియు సంస్థానములకు బ్రిటీషు ఇండియాతో సామరస్యమే కాని విరోధము లేదనియు సుప్రీంకోర్టు స్థాపించవలయుననియు వాక్రుచ్చిరి.

చర్చనీయాంశములు

ఈ అంశములగూర్చి చర్చించవలయునని కార్యక్రమమున్నట్లు సూచింపబడెను;

(౧) బ్రిటిషుఇండియా భావిరాజ్యాంగవిధానములో సంస్థానములకుగల స్థానము. భారత సమాఖ్యగూర్చి సంస్థానముల వైఖరి.

(౨) భారత కేంద్రశాసన సభలలో సంస్థానములకు గల స్థానము.

(౩) సైమను నివేదికలో సూచించినట్టి కౌన్సిలు విధానము.

(౪) భారత దేశమునకు సుప్రీంకోర్టు. దాని పద్ధతి.

(౫) సంస్థానములకు బ్రిటిష్ఇండియాకుగల ఆర్థిక సంబంధము.

ప్రజాప్రముఖుల విజ్ఞప్తి

ఈసభకు నరసింగరావు, గుండప్ప, వేంకటప్ప, మల్లప్ప, కృష్ణారావు, గాడ్గిలు మున్నగు ప్రజాప్రముఖులును ఆహ్వానింపబడిరి. వీరందఱు కలిసి ఈ విజ్ఞప్తి ప్రకటించిరి:-

కాంగ్రెసువారు పాల్గొననిది రౌండుటేబిల్ సభవలన మంచిఫలితము కలుగజాలదు. సంస్థానాధీశుల ప్రతినిధులు పోగ కొందఱు ప్రజాప్రతినిధులనుకూడ తీసికొనవలయును. సంస్థానాధీశులేకాని వారి ప్రతినిధులేకాని నిర్బంధముగ అన్నిసంగతులు వెల్లడించజాలరు రౌండుటేబిల్ సభచే భారత సమాఖ్య విధానమంగీకరింపబడవలయును. సామ్రాజ్యప్రభుత్వముతో డొమినియను ప్రతిపత్తి సంబంధముండవలయును సైమను నివేదిక పైలాటి ప్రతిపత్తిచ్చుకొనరాదు. మున్నగునవి సూచించుట ముఖ్యావసరము. ఆర్థికసంబంధము గూర్చి ఆగస్టు వజ్ఞుల కమిటీ నేర్పాటు చేయవలయును. సంస్థానాధీనులు తమరాజ్యములలో వెంటనె బాధ్యతాయుత పరిపాలనము నెలకొల్ప వలయును లేనిచో సంస్థానములు బ్రిటీషు ఇండియాలోని రాష్ట్రములతో సమానముగ నుండజాలవు, సమాఖ్య పరిపుష్టి యేర్పడజాలదు.

సభ

ఆగస్టు ౨౦ తేదిన మైసూరు సూచించిన విషయములగూర్చి చర్చలుజరిగెను. సభలో పాల్గొనిన సభ్యులలో అధికసంఖ్యాకులు సైమను నివేదికను నిరసించిరి. గాంధీజీ లేనిది రౌండు టేబిల్ సభజరుగ కూడదని అప్పీలు చేయబడెను. బ్రిటిషు ఇండియా ప్రముఖులు సంస్థానముల గూర్చి శ్రద్ధగైకొన వలయునని కోరబడెను. దివానుగారి ఉపసంహార వాక్యములతో సభముగిసెను.

స్థానిక వార్తలు

నల్లగొండ తాలూక్దారు

మిర్జా గులాం మహమూద్ బేగ్ సా॥ కు ఒకవేయి రూపాయల వేతన మొసగుటకు అంగీకరింపబడినది.

భాషాంతరీకరణశాఖ

ఈ శాఖ కాల పరిమితిలో మూడునెలలు హెచ్చింపబడినది. ఈలోపల క్రొత్త మార్పులేమి చేయవలయునో ఆలోచింపబడును.

డివిజను ఆఫీసరుల మార్పులు

రియాజొద్దీన్ అహమదు సా॥ జగ్త్యాలనుండి ఉస్మానాబాదకును, కుతుబొద్దీన్ ఖాన్ సా॥ ఉస్మానాబాదనుండి ఓద్గీరుకును మార్చబడిరి. జగ్త్యాలగూర్చి ముందు నియామకము జరుగును.

ఉస్మానియా విశ్వవిద్యాలయము

చరిత్ర సంఘముయొక్క దశాబ్దోత్సవము ఆగస్టునెల ౨౬ తేదినుండి ౩౦ తేదివరకు జరుపబడును.

విద్యాశాఖవారి కాలుబంతి యాటలు

నిన్నటిదినము సాయంకాలము ౫ గంటలకు నైజాం కాలేజి మైదానమునందు చాదర్ఘాట్ హైస్కూలు బి జట్టు సిటీకాలేజి హైస్కూలు ఏ జట్టు మధ్య కాలుబంతి యాట జరిగెను. ఇందు చాదర్ఘాటు స్కూలు జట్టు ఒక గోలుతో గెలిచెను ఫైనల్ ఆట మంగళవారము నాడు జరుగును

అనాథ విద్యార్థి గృహము

రాజాబహదురు వేంకటరామారెడ్డి కొత్వాలుగారు రెసిడెన్సి బజారునందలి అనాథ విద్యార్థి గృహమును దర్శించిరి రు ౨౫ ౦ విరాళము నిచ్చిరి

రెండవ

ప్రజాపక్ష విద్యా మహాసభ

అధ్యక్షుడు

డాక్టరు రామప్రసాద్ త్రిపాఠీ, డి. యస్సి (లండను)

తారీఖులు

౩౦ మెహరు. ౧ అబాను ౧౩౩౯ ఫ(౫,౬ సెప్టెంబరు ౧౯౩౦)

ఆహ్వాన సభాసదుల రుసుము రు ౫

ప్రతినిధి రుసుము రు ౨

ప్రధాన కార్యదర్శి, ప్రజాపక్షవిద్యామహాసభ

౧౧౧ గుల్జారు, రెసిడెన్సిబజారు

హైదరాబాదు

ఉరుదూ నిఘంటువు

ఉస్మానియా కళాశాలాధ్యాపకులగు మౌల్వీ అబ్దుల్ హక్ సా॥ ఉర్దూ నిఘంటువు తయారొనర్చెదనని యిచ్చిన గడువు ముగిసినందున కౌన్సిలులో చర్చ జరిగి మరల నిబంధనలచే వీరికి పది సంవత్సరముల గడువునిచ్చి నెలసరి వేతన మొసగుట అంగీకరింపబడెను.—

ఈ నిఘంటువు పది సంవత్సరములలో పూర్తి చేయవలయును. ఇట్లు చేయుటకు కొన్ని నిబంధనలు యేర్పాటు చేయవలయును ప్రతి సాంవత్సరిక నివేదిక విద్యాశాఖాధ్యక్షుల అనుమతితో కౌన్సిలులో ప్రవేశ పెట్టవలయును ఇంతవరకు నిబంధనల ప్రకారము కార్యము జరుగుచున్నదో లేదో తెలిసికొని ముందు జరుపుటకు ఆజ్ఞ నొసగుదురు. నిఘంటు ముద్రణా వ్యయములు సర్కారే భరించవలెను. నిఘంటువుపై కాపీరైటు అధికారమును ఉస్మానియా విశ్వవిద్యాలయము వారికే కలిగియుండును, ఇదితప్ప నింకే సహాయము ప్రభుత్వము చేయదు ఈ కౌన్సిలు తీర్పును ప్రభువుగారంగీకరించిరి.

పుస్తక దానము

యర్రమిల్లి వీరభద్రయ్య గుప్త గారు [యిమాంబాడ, సికింద్రాబాదు] మహారాష్ట్ర భాషా కల్పవల్లి సంఘ గ్రంథాలయమునకు ౧౭ వ ఆగస్టు ౧౯౩౦ రోజున యమూల్యమయిన హిందీ గ్రంథములు ౭౦ తెనుగు గ్రంథములు ౧౨ దానమొసగి తమకుగల గ్రంథాలయాభిమానమును వెల్లడించిరి

గోలకొండ గ్రామ ఆదిహిందూ సంఘ వార్షికోత్సవము

ప్రమోదూత నామ సం॥ శ్రావణ బ॥ ౧౫ (౧౭ మెహరు ౧౩౩౯ ఫ) రవివారము ఉదయము ౧౦ గం॥ మొదలుకొని సాయంత్రము ౫గంటలవరకు [illegible] రెడ్డి [illegible] గారి అధ్యక్షతన గోలకొండ గ్రామమందు జరుపబడు వార్షికోత్సవమునకు స్వజాతీయ సోదర సోదరీమణులు సకాలమునకు దయచేయ ప్రార్థితులు.

ఇట్లు

గోలకొండ సంఘ సభాసదులు

పరోపకారిణీ బాలికా పాఠశాల

సికింద్రాబాదునందలి పాఠశాలకు శ్రీ ధర్మవీర వామనరావు నాయకు గారు రు ౧౫౦ దానము పంపినారు. మా పాఠశాల (౩౦) బాలికలును, ౬ గురు ఉపాధ్యాయులును శ్రీవారి కృతజ్ఞులు

ఇట్లు

ఎస్ సీతమ్మ పాఠశాల స్థాపకురాలు

డాక్టరు సప్రూగారు

వీరు నిన్న సాయంత్రము రాజప్రతినిధితో కలియుటకు సిమ్లా వెడలిరి ఒకవారము రోజులలో మరలరాగలరు

రెడ్డి హాస్టలు

నిన్న సాయంత్రము ౫ గంటలకు మహామహోపాధ్యాయ కొన్నకంటి గణపతిశాస్త్రిగారు, "మానవునకు మతము అవసరమా" [illegible] అనువిషయము గూర్చి ఉపన్యసించిరి. [illegible] ఎం ఎ ఎల్ టి అధ్యక్షత వహించిరి [illegible] రాబోవు సంచికలో ప్రకటింపబడును [illegible] గూర్చి ఉపన్యసించెదరు

బహిరంగ సభ

సికింద్రాబాదునందుగల [illegible] సాయంత్రము [illegible] గారి అధ్యక్షతన [illegible] శాస్త్రిగారును [illegible] ఉపన్యసించిరి [illegible]

ఆర్యసమాజ సభ

నిన్న సాయంత్రము [illegible] గంటలకు సికింద్రాబాదు [illegible] వైదిక విద్యాలయమునకు [illegible] గణపతి శాస్త్రులవారు "[illegible]" గూర్చి ఉపన్యసించెదరు [illegible]

ఇట్లు,

[illegible] వైదిక ధర్మబోధిని సభయు [illegible]

వెలమవిద్యార్థుల ఉన్నత విద్య

(ఒక వెలమ విద్యార్థి)

పత్రికలో మాడపాటి హనుమంతరావు పంతులుగారు వ్రాసిన వ్యాసమును చదివితిని. పంతులు గారిని [illegible] వెలమవిద్యార్థులు ఉన్నతవిద్య నభ్యసించుటకు ముందంజ వేయుచున్నారు. ప్రస్తుతము హైదరాబాదునగరమున కళాశాలయందు విద్యనభ్యసించు వెలమ విద్యార్థులు పదిమంది యున్నారు. రెడ్డిబోర్డింగు కార్యనిర్వాహకవర్గము వారు వెలమ విద్యార్థులకు చేయుచున్న సహాయము మాన్యమయినది. హైదరాబాదునందు విద్య నభ్యసించుచున్న ముప్పదిమంది వెలమవిద్యార్థులలో ఇరువదిమంది రెడ్డిబోర్డింగునందే నివసించుచున్నారు. ఇందు ఏడ్గురు కళాశాల విద్యార్థులు గలరు. మిగిలినవారు పాఠశాలలయందు చదువుచున్నారు. రెడ్డిబోర్డింగు కార్యనిర్వాహకవర్గమువారు అయిదుగురు విద్యార్థులకు విద్యావేతనము లిచ్చుచున్నారు. ఈ విద్యార్థులు పైవర్గమువారికెంతయు కృతజ్ఞతకు పాత్రులయియున్నది. ఆంధ్రముఖ్యులుగా రాజాబహాదురు కొత్వాలు వెంకట్రామారెడ్డిగారు వెలమ విద్యార్థులందు కనబరచుచున్న ప్రేమ నిరుపమానము. వారిదివరకు పై నుదహరించిన అయిదుగురు విద్యార్థులకు విద్యావేతనము లిప్పించుటయేకాక ఇటీవల మరి నలుగురు వెలమవిద్యార్థులకు అన్నవస్త్రము లిప్పించి వారు విద్యనభ్యసించుటకు తగు సౌకర్యములన్నియు చేకూర్చిరి. ఇదివరకు వారిసహాయము నపేక్షించిన ప్రతివెలమ విద్యార్థియు సఫలమనోరథుడై యున్నాడు. ఇట్టి విద్యార్థులయందు వారికిగల అవ్యాజానురాగమునకు ప్రబల నిదర్శనము

వెనుకబడియున్న వెలమసంఘమునందు విద్యావ్యాప్తి వేగముగా జరుపుట యావశ్యకము. ఇందుకు వెలమవిద్యార్థులకు ప్రోత్సాహ మొసగు టవసరము. పలుకుబడిగల వెలమ ప్రముఖులకిది ఘనకార్యము కాదు. వారు ఇట్టికార్యమును సాధించుట సులభమునైనను. వ్యక్తిపరముగనైనను కొనసాగించవచ్చును. కేంద్రసంఘ కార్యదర్శిగారి ద్వారా కూడ విద్యార్థులకు సహాయమొనర్చుట సమంజసముగనే యున్నది. అయినను రెడ్డిబోర్డింగు కార్యనిర్వాహక సమితివారు ఈ భారమును ఇంతవరకుండే వహించియున్నారు. ఇప్పుడు క్రొత్త మార్గములు వెతకవలసిన అవసరములేదు. దాతలు వారికి సెక్రటరీ ద్వార తమ విరాళములను పంపించి సహాయము చేయ వీలుకలదు. ఇటుల చేసినచో వెలమ ప్రముఖులు పై కార్యనిర్వాహకవర్గమువారు వెలమవిద్యార్థులకు చేయుచున్న సహాయమును గుర్తించినవారయ్యెదరు. ఈ మార్గము వలన మన రాష్ట్రమునకు [illegible] ఈ రెండు సంఘముల మధ్య సహకారభావము పెంపొందించుటకు వీలు కలుగును. ఉదారభావులగు వెలమ మహాశయులు ఈ విషయమును విశాలదృష్టితో విచారించెదరుగాక!

నైజాముసాగరు

(ప్రత్యేక విలేఖరి)

వ్యవసాయము

సరియైన వర్షములు లేకున్నను, జలాశయము నిండినది. పంట కాలువలయందు నీరు పారుచున్నది. కాలువల కట్టలకెంతైనను ప్రమాదము కలుగలేదు.

అపారమయిన భూప్రదేశము కలదు. సాగుబడి చేయుటకనేక కష్టములు కలవు. చెట్టుచేమలు నరుకవలయును. గుంటపెట్టలు సమముచేయవలయును. క్రొత్త గ్రామము లేర్పర్చవలయును. ఇవి ధనికులకు సాధ్యమయ్యెడివే గాని పేదకాపులకు నిరుత్సాహకరము. ఏగ్రామమువారికి తగినంత భూమి ఆగ్రామస్థులకు కలదు. దానినివిడిచి క్రొత్త సేద్యగాండ్ర వంటి [illegible]. కృషికుల సేవలు, భూముల ధరయు [illegible], పరిస్థితులు గ్రహించి [illegible] చేయుచున్నారు. ఈ విషయములో సర్కారువారు ఏదైన సహాయము చేయుదురన్నట్లు తోచుటలేదు.

పరీక్షార్థమైన తోటలు

ఈతోటలు నెలకొల్పుటయందు సర్కారువారి [illegible] గాని మొత్తము రైతుల సౌకర్యార్థమనియు [illegible] యున్నది. అటువంటి కృషికులు [illegible] ప్రదేశములలో నిట్టితోటలు స్థాపించిన నెంత బాగు!

పటేండ్లప్రభుత్వము

ప్రత్యేక తాలూకుదారు గారైన మహమ్మదు జేగ్ సా|| కరు యుదార హృదయులై, మారదేశములనుండి, భూములకై ప్రయాణములు చేసివచ్చెడివారికి తగినమన్నన చేయుచు, సహాయము చేయుచున్నారు. పటేండ్లు తమ నిరంకుశాధికారము సాగించుచున్నారు. ప్రయాణికుల నక్కర జేయుటయే గాక, భూముల నంబరుల నెరుగగా [illegible] మాపురండి సుమాస్తా [illegible] లేదు, మాకు వ్యవధిలేదు, అని కష్టపెట్టుచున్నట్లు తెలియుచున్నది.

లోకలు అలవెన్సు

అబ్కారి ఉద్యోగులు పలువిధముల ప్రయత్నములు చేసి ఉత్తర ప్రత్యుత్తరము లెన్ని [illegible] చేసి నోటు లెన్నియో [illegible] తెరవేరక అప్పుడని యూహించి కాబోలు నవాబు [illegible] బహదూర్ గారు యిచ్చుటకై [illegible] యుండగా, [illegible] చేసుకొనిరి. వారు ఆలోచనపరులు గాన నిరుత్సాహపడక లోకలు అలవెన్సుకొరకు ప్రయత్నించెదరు గాక!

రెడ్డి విద్యార్థి వసతిగృహ వార్షికోత్సవము

రెడ్డివిద్యార్థి వసతిగృహ వార్షికోత్సవమును, రెడ్డి గ్రంథాలయ ప్రవేశోత్సవమును మహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహద్దుర్ యమినుస్సల్తనత్ సదరె ఆజమ్‌గారి యాజమాన్యమున ఈ ౧౩౪౭ ఫసిలి అబాన్ నెల ౭,౮ తారీఖులలో [భాద్రపద బ॥ ౮,౯లు] జరుప బడును. ఆదే సమయమున రెడ్డిహాస్టలు యొక్కయు, రెడ్డిజన సంఘము యొక్కయు క్రొత్త ఎన్నికలు జరుగును. మరియు రెడ్డిజన సంఘ నిబంధనలు ఆమోదింప బడును. కావున రెడ్డిజనసంఘ సభ్యులగు మీరు తప్పక పై తారీఖులందు రెడ్డిహాస్టలునకు దయచేసి మమ్ము అనుగ్రహింతురని మనవి. సభ్యులందరకును భోజన వసతు లేర్పాటు చేయబడి యున్నవి. ఈ యుత్సవము రెడ్లకందరికిని సంబంధించిన విషయము. కావున ఎన్ని పనులున్నను తాము అవకాశము కలిగించుకొని తప్పక విచ్చేసి తమ జాత్యభిమానమును వెల్లడింతురని కోరుచున్నాము. అనేక రెడ్డి సోదరులు విచ్చేయుచున్నారు.

ఇట్లు విధేయుడు
వెంకటరామారెడ్డి కొత్వాల్
జనరల్ సెక్రటరీ.

బొంబాయి పరిస్థితులు

ఒక ఇంగ్లీషు పత్రికా ప్రతినిధి తెలిపిన విషయములు

బ్రిటిషు వ్యాపారము పడిపోయినను విచారము.

బ్రిటిష్ సామ్రాజ్యములో బొంబాయి నగరము మూడవ పట్టణము. భారత దేశములో వస్త్ర వ్యాపారమునకు ముఖ్యస్థానము. ప్రస్తుతమిప్పుడు మా చినను నిరుత్సాహమే వ్యాపించి యున్నది. రేవులలో కొన్నియో నావలు పడియున్నవి ప్రతి సూర్చి శీఘ్ర వహించు వారే లేరు. ఎన్నియో మిల్లులు మూయబడినవి. బ్రిటిషు యజమానుల దుకాణములు తెరువబడి యున్నను, వారుకూడ బహిష్కరణము వలన భయపడుచున్నారు. ఏ దినమునకు ఆరణాలు లాభము సంపాదించుచున్నారో లేదో తెలియదు. ప్రతివీధియందును వేలకొలది తెల్లని గాంధి టోపీలు పెట్టుకొనిన వలంటీరులు, "బ్రిటిషు వస్తువులను బహిష్కరించుడు" అను కేకలు వేయుచు కానబడుదురు. స్త్రీలెందరో విదేశ వస్త్రములను విడిచి నారింజరంగు ఖద్దరును కట్టుచున్నారు. వీరు భారత దేశమునందు ఒకగజము విదేశగుడ్డ లేకుండ కాల్చివేయుటకు నిశ్చయించుకొనినారు. ౧౫౦ వేల కుటుంబీకులు బ్రిటిషు వస్తువులను కొనమని వలంటీరులకు ప్రతిజ్ఞ చేసియున్నారు. విద్యార్థులు కూడ పండితమోతీలాలుగారి సందేశానుసారము స్వాతంత్ర్య సమరమునకై పాఠశాలలను, కళాశాలలను, విడచిరి.

దీనికంతకును కారణమేమి? దీనికి రెండు కారణములుగలవు. ఒకటి బొంబాయినగరము గొప్ప వర్తకమునకు కేంద్రమగుటయు. రెండవది గాంధిగారు ఉప్పు సత్యాగ్రహము బొంబాయి రాష్ట్రమునందే నారంభించుటయు. బొంబాయిలో కలిగిన ఫలితము దేశమంతటను కలుగును.

ఈ పరిస్థితులను చక్కబెట్టుటకు హిందువులు ఇంగ్లీషు జాతులలో మనస్పర్థలు తొలగ వలయును. దీనికై బ్రిటిష్‌వారు ప్రయత్నించ వలయును. లేనిచో వారు సమస్తమగిని విక్రయించుకొనుటకు వేరుమార్కెటు చూచుకొనగలరు.

బ్రిటిషువారి వ్యాపారము తగ్గుటజూచి ఇతరజాతులవారు తమవ్యాపారమును వృద్ధిచేయుటకు పండ్లెత్తుచున్నారు. ముఖ్యముగా అమెరికా వారిని బ్రిటిషువారు గమనించ వలయును. ఇంతవరకే అమెరికావారి మోటారు లెన్నియో భారతదేశమునందు గలవు. జర్మనీవారు రంగులు, మెషీనులు, దిగుమతి చేయుచున్నారు. ఇటలీవారు పట్టువస్త్రములను జపానువారు నూలువస్త్రములను, బెల్జియము వారు ఇనుము, ఉక్కు, ఇంతవరకు దిగుమతి చేయుచున్నారు. జపానునీయులు ఎన్నియో కొత్తరకముల వస్త్రములు తయారుచేయుచుండ బ్రిటిషువారు మాత్రము అభివృద్ధి యత్నము చేయుటలేదు.

విన్నారా?

శాసనసభలను మాలీవారు బంద్లవారు మొదలు అభ్యర్థులుగ నిలుచుచున్నారు.

* * * *

ఇంగ్లీషువారు తమ వస్తువులు విక్రయించుకొనుటకు గొప్పమార్కెటుగను భారతదేశము పోవునని భయపడుచున్నారు.

* * *

విద్యార్థులు జాతీయోద్యమమునందు చేరరాదని హెచ్చరికలు హితబోధ చేయుచున్నారు.

* * * *

యూరోపియనులకు ప్రత్యేకముగనున్న మానవ తరగతి వైద్యశాలలు తొలగింపనున్నారు.

* * * *

బ్రిటిషువారు ఆఫ్రీడీలవారితో ఏక బాంబులు వేసి జయమొందినారు.

* * * *

బొంబాయిలోని ఆంగ్లేయ వర్తకులను దినదినము అవమానములకు గురిచేయుచున్నారు.

* * * *

బ్రిటిషు వస్తువులకై ఒక పైసాయైన ఖర్చుపెట్టరాదని దేశ నాయకులు చెప్పుచున్నారు.

* * * *

కొలముపోయిన కర్షకులు కంటతడి పెట్టుచున్నారు.

* * * *

ప్రస్తుతము బ్రిటిషు సరుకు మన హైదరాబాదులో మాత్రమే బాగుగ విక్రయించబడుచున్నదట.

* * * *

... ౧౧ ఎండ్ల పిల్లవాడు ... బ్రిటిషువారి ... నిషేధమును ... ప్రచారముచేసినందుకు ... పంపగాను

* * * *

... నివేదిక ప్రతి ... విక్రయించ బడినవట.

* * * *

అతిపిన్న సత్యాగ్రహి ... చేసినందుకు అలహాబాదులో ౧౧ సంవత్సరముల బాలుని అరెస్టు చేయబడెను.

* * * *

మహాత్మా గాంధీ ౧౯౩౦ సంవత్సరము చంద్రాప్రభుత్వమువారిపుడే ఇమ్ముట నిరాకరించినారు.

* * * *

జన్మాష్టమి ... కలకత్తాలో ఒక ... జాతీయ ... శ్రీకృష్ణుని పటము పెట్టిపూజ చేయుచుండ ... పోలీసులు ... దానిని ... చేసిరి.

గ్రంధ విమర్శనము

పూలతోట గ్రంథమాల.

సంపాదకులువిద్వాన్ కంభంపాటిఅప్పన్న శాస్త్రిగారు. వార్షిక చందా రు॥౧-౪-౦లు. విలాసము,సఖ్యానగరు హైస్కూలు వద్ద. ఇందు బాలబాలికలకుపయోగమగు మంచివ్యాసములు కథలునుపద్యములును వ్రాయబడుచున్నవి. "యూత్స్ నోబిల్ పాద్"నుండి ఎత్తివ్రాయబడిన సాహసము వ్యాసమును, ఉస్మానియా విశ్వవిద్యాలయ మెట్రికులేషనుపరీక్షకును హెచ్.ఎల్. ఎల్. సి.పరీక్షకును, పరనీయ గ్రంధముగానున్న మార్కండేయ పురాణములోని కౌశికు నికథయును, స్కూలువిద్యార్థులకుఎంతేనియు పకరించుననుటలోసందేహముండజాలదు. ఆంధ్రసోదరులెల్లరీపూలతోటను ఆదరింతురుగాక సంవత్సరచందానొకేసారిచెల్లించజాలనివారు ప్రతిపుస్తకమునకు రెండణాలతపాల చీట్లు పంపి తెప్పించుకొనవచ్చును. సంపాదకులు ముఖ్యముగ బాలబాలికలకును, విద్యార్థులకును ఉపయోగపడునట్టిపత్రికయుండవలయునను యుద్దేశముతో నీగ్రంథమాల స్థాపించి మాసపత్రికవలె అన్నివిషయములను ప్రకటించుచున్నారు. ఈపూలతోట నిజాంరాష్ట్రమందున పూలతోటలను నెలకొల్పుగాక యనికోరుచున్నాము.

కాలమాన నివేదిక

వర్షము

ఆగస్టునెల ౧౬ వ తేది కంతముగావారమున కొన్నిచోట్ల వర్షము కురిసినది. ఆంతియు నీటి కుంటలన్నియు తెగాకాచులు

పైరులు

పుణాసపెరుగుట కలువుతీయు చున్నారు. కొం కొన్నిచోట్ల వర్షము లేనందున ఎండుచున్నవి తెలంగాణములో కొన్నిచోట్ల వరిపైరు ఇంకను నాటుచున్నారు పైరుకు బాగుగనున్నది

మేత: నీరు

మరాట్వాడి జిల్లాలలో సటికరవును, ౯ జిల్లాలలో మేతకరవును కలదు. కొని గుల్బర్గా పర్భని జిల్లాలలో నీటి కవురుచాల కలదు.

పశువ్యాధి

పశువ్యాధి ౬ జిల్లాలలోను వ్యాపించియున్నది.

ధాన్యపు ధరలు

గోధుమ, బియ్యము, జొన్నలు జిల్లాలలో రూపాయికి ౫, ౮౺, ౧౬౺ సేర్లు విక్రయింపబడినవి.

వర్ష వివరము

ఈవారములో సగటున వర్షము దిగువవిధముగ కురిసినది —

హైదరాబాదు నగరము	
అత్రాఫ్‌బల్దా	౨.౦౮
ఔరంగాబాదు	౦.౨౩
బీడు	౦.౦౯
పర్బని	౦.౫౭
నాందేడు	౦.౩౯
గుల్బర్గా	౦.౦౩
రాయిచూరు	౦.౧౫
ఉస్మానాబాదు	౦.౭౮
బీదరు	౦.౨౪
మెదకు	౦.౬౯
మహబూబునగరు	౦.౦౨
నల్లగొండ	౯.౦౧
నిజామాబాదు	౦.౬౨
వరంగల్లు	౦.౫౯
ఆదిలాబాదు	౦.౭౦
కరీంనగరము	౦.౯౭
మొత్తము సగటున	౦.౬౯

వర్షాకాల ప్రారంభమునుండి ఆగస్టు ౧౮ వ తేదీవరకు మొత్తము సగటున ౧౧.౫౭ ఇంచుల వర్షము కురిసినది. గత సంవత్సరమిదే తారీఖువరకు ౧౦.౫౦ ఇంచులవర్షము కురిసెను.

మీరుచదివినారా?

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨ సంఘోద్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర	౦-౪-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౮-౦

లేకున్న నేడే తెప్పించుకొనుడు.

ఈ నాలుగు గ్రంధములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ శ్రీకంఠ నామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయ వ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

గోలకొండ పత్రికా కార్యాలయము

తూప్రు బజారు హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 బి. ఎస్. సెట్టి అండు కో రెసిడెన్సీబజారు

2 నా. గౌరీశంకరవర్మ ,,

3 కాళిదాసు బి పురోహిత్ ,,

4 కే. యశ్వంతరావు మహాలా వర్తూరు మసీదు ఎదుట } గౌలిగూడ

సికింద్రాబాదు

1 మట్పూరి నారాయణ మూర్తి జనరల్ బజారు.

గోలకొండ పత్రిక

తూప్రు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రూ.	౭—౦—౦
అర్ధ	,,	౩—౧౨—౦
విడి పత్రిక		౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press. Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy